# రక్తదానం చేసి ప్రాణదాత కండి

**- మాజీ ఎమ్మెల్యే రాచమల్లు**

**రాజుపాలెం న్యూస్ -9 డిసెంబర్ 21 :** రక్తదానం చేసి ప్రాణదాత కండి అని వైద్యుల సూచనలు సలహాలతో పాటు వైద్యంతో అందరూ ఆరోగ్యంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే వైయస్సార్సీపి అధికార ప్రతినిధి రాచమల్ల శివప్రసాదరెడ్డి అన్నారు. మండల పరిధిలోని కొర్రపాడు గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదినం, మరియు రాచమల్లు శివప్రసాద్ రెడ్డి జన్మదినం ను పురస్కరించుకొని ఆదివారం వైయస్సార్సీపి మండల కన్వీనర్ బాణా వెంకట కొండారెడ్డి ఆధ్వర్యంలో హోలీ స్టిక్ హాస్పిటల్ మరియు ఫ్రెండ్స్ బ్లడ్ డోనర్స్ వారి సౌజన్యంతో మెగా రక్తదాన శిబిరం, ఉచితవైద్య శిబిరం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా హాజరైన రాచమల్ల శివప్రసాదరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా జీవించాలని, రక్తదానం చేస్తే ప్రాణాపాయస్థితిలో ఉన్న తోటి మనిషి జీవితం నిలబెట్టవచ్చని ఇటువంటి కార్యక్రమంను మా



ప్రియతమ నాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని ఏర్పాటు చేయటం ఎంతో గర్వంగా ఉందని తెలిపారు. వైద్య శిబిరంలో వైద్యం అందిస్తున్న వైద్యులతో మాట్లాడుతూ ప్రజలకు ఏయే సేవలు అందిస్తున్నారని తెలుసుకున్నారు, రక్తదానం చేయు యువకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బంగారు రెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ శారద,మాజీ ఎంపీపీ ప్రభాకర్ రెడ్డి, మాజీ ఆప్కాబ్ చైర్మన్ మల్లెల ఝాన్సీ రాణి, రాజా రామ్మోహన్ రెడ్డి, గోపల్లె గోవర్ధన్ రెడ్డి, వంశీధర్ రెడ్డి,డాక్టర్లు రాజశేఖర్ వర్మ, హరీష్ బాబు, నాగ శేఖర్ రెడ్డి, సుహేల్ అహమ్మద్, మరియు ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

# చరిత్రకారుడు బొమ్మిశెట్టి రమేష్ కు సన్మానం




**కడప బ్యూరో న్యూస్ -9 డిసెంబర్ 21:** కడప పట్టణం ఎర్రముక్కపల్లి లోని సిపి బ్రౌన్ గ్రంథాలయంలో కలమల్ల శాసన ప్రతిరూప ఆవిష్కరణలో ఆదివారం మైదుకూరుకు చెందిన రచయిత చరిత్రకారుడు బొమ్మిశెట్టి రమేష్ ను స్వర? భారతి ట్రస్ట్ చైర్ పర్సన్ దీపా వెంకట్ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జానమద్ది సాహితీ పీఠం నిర్వాహకులు జానమద్ది విజయభాస్కర్, అధికార భాషా సంఘం అధ్యక్షులు పూల త్రివిక్రమ రావు, యోగివేమన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ బెల్లంకొండ రాజశేఖర్, సంచాలకురాలు ప్రొఫెసర్ పార్వతి, ఎరికల్ ముత్తురాజు వంశ వారసులు పివిఎల్ఎన్ రాజు , సీనియర్ జర్నలిస్ట్ బొమ్మిశెట్టి మోహన్, పూర్వ అధికార భాష సంఘం సభ్యులు డాక్టర్ తవ్వా వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల భవనంలో వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు

**- జగనన్న జన్మదిన కానుకగా దివ్యాంగులకు**

**అరవిందనాథరెడ్డి దుస్తుల వితరణ**

**పులివెందుల న్యూస్-9 డిసెంబర్ 21:** జననేత వైయస్ జగన్ 53వ జన్మదిన సందర్భంగా 30 మంది దివ్యాంగులకు సింహాద్రిపురం వైఎస్ఆర్ సీపీ సీనియర్ నేత వెన్నపూస అరవిందనాథరెడ్డి దుస్తులు వితరణగా అందించారు. పులివెందుల పట్టణం ముద్దనూరు రోడ్డులోని వికలాంగుల కమ్యూనిటీ భవనంలో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మార్కెట్ యార్డు మాజీచైర్మన్ గోటూరు చిన్నప్ప, హాలు గంగాధర్ రెడ్డి తదితరులు జగన్ జన్మదిన కేక్ కట్ చేసి దివ్యాంగులకు అందించారు. జగనన్న ఆయురారోగ్యాలతో, అప్రతిహత ప్రజాదరణతో అదుతే విజయాలు సాధించి, ఆంధ్రరాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపించేందుకు, తనదైన శైలిలో సువర?పాలన అందించేందుకు తగిన శక్తియుక్తులను ఆదేవుడు ప్రసాదించాలని



ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం సీనియర్ వైఎస్ఆర్సిపి నేత, ప్రముఖ రైతునాయకులు వెన్నపూస అరవిందనాథరెడ్డిని ద ృశ్యాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిధులుగా విచ్చేసిన సింహాద్రిపురం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి దేవిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, బిదినంచర్ల బ్రహ్మానందరెడ్డి తదితరుల చేతుల మీదుగా 30 మంది దివ్యాంగులకు, అరవింద నాథరెడ్డి సమకూర్చిన దుస్తులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా దేవి రెడ్డి శ్రీకాంత్ రెడ్డిని వికలాంగుల సంఘంసభ్యులు ఘనసన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, వైయస్సార్ వికలాంగుల విభాగం పులివెందుల కన్వీనర్ చాగలేటి భాస్కర్, లోమడ హ ృషి కేశవరెడ్డి, సోమా చెన్నకేశవరెడ్డి, రామగిరి జనార్దన్ రెడ్డి, కాంబల్లె జగన్, ప్రముఖ సినీ నటుడు పద్మనాభం కుమారుడు ఆనంద్, కామధేను టెక్స్ టైల్స్ యజమాని చాంద్ బాషా, కౌన్సిలర్ దాసరి చంద్రమౌళి, హరి, ఈశ్వరయ్య, బలిజ పల్లె గంగిరెడ్డి, సాయి పాల్గొన్నారు.

# పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం




**ప్రొద్దుటూరు న్యూస్-9 డిసెంబర్ 21 :** రోటరీ కంటి ఆసుపత్రి ఆవరణంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రంలో చిన్నారులకు రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ గజ్జల వెంకటేశ్వర రెడ్డి, రోటరీ ట్రస్ట్ సెక్రెటరీ బేపారి జాకీర్ అహ్మద్, జాయింట్ సెక్రెటరీ బాల సూర్య రావు లు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలియో రహిత సమాజాన్ని ఆవిష్కరించుట ద్వారా ఆరోగ్యకర సమాజాన్ని ఏర్పాటు చేయవచ్చని తద్వారా విద్యాభివ ృద్ధి సామాజిక అభివ ృద్ధి ఆర్థిక పురోగతి సాధించుటకు మెండుగా ఉపయోగకరంగా ఉంటుందని ప్రపంచవ్యాప్తంగా పోలియో చుక్కలు ఆరోగ్య శాఖ సమన్వయంతో రోటరీ క్లబ్ ద్వారా ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతున్నదని ఇంతటి మహత్తరమైన సేవా కార్యక్రమంలో భాగస్వాములమై చిన్నారుల ఆరోగ్యమే భవ్య సమాజ నిర్మాణానికి పునాదిగా భావించి చేపట్టిన పోలియో చుక్కల పంపిణీ ఆదర్శనీయమని అభిలషనీయమని రోటరీ కంటి ఆసుపత్రి వద్ద ఏర్పాటుచేసిన కేంద్రంలో 100 మంది పైగా 0-5 సంవత్సరాల పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరిగిందని ఈ కార్యక్రమంలో సిబిఐకి కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ నాగార్జున ఆశ వర్కర్లు కే లక్ష్మీదేవి కే శైలజ బీ రమణమ్మ బి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిర్మయంగా వెలుగుతున్న శ్రీ కనకదుర్గమ్మ



**రాయచోటి న్యూస్-9 డిసెంబర్ 21:** అన్నమయ్య జిల్లా రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోని గాలివీడు రింగ్ రోడ్ సమీపంలోని ఎగువ అబ్బవరం ప్రాంతం ఇటీవలి రోజుల్లో భక్తిశ్రద్ధలతో



కళకళలాడుతోంది. ఈ ప్రాంతంలో వెలసిన శ్రీశ్రీశ్రీ కనకదుర్గమ్మ తల్లి ఆలయం భక్తులకు ఆధ్యాత్మిక ధామంగా మారింది. అమ్మవారి దర్శనం కోసం వచ్చే ప్రతి ఒక్కరికి ఒక ప్రత్యేకమైన శాంతి, ఓదార్పు, ధైర్యం కలుగుతుంది. అమ్మవారి దయ ఉండాలి అదే చాలు అన్న నమ్మకంతో భక్తులు తెల్లవారుజాము నుంచే అమ్మవారి సన్నిధిని చేరుతుంటారు. వారి జీవిత ప్రయాణంలో ఎదురయ్యే కష్టాలు, సందేహాలు, ఆశలు, ఆకాంక్షలు అన్నింటిని అమ్మవారి పాదాల వద్ద ఉంచి సాంత్వనతో తిరిగి వెళ్లడం ఇక్కడి భక్తుల ఆత్మీయ అనుభవంగా మారింది. భక్తి మార్గం అమ్మవారి అండతో ముందడుగు అమ్మవారి శరణు చేరిన ప్రతిసారి భక్తుల హ ృదయంలో కొత్త ఆశ వెలుగుతుంది. ప్రతి కోరిక, ప్రతి మనసులోని మాట అమ్మవారు ఆలకిస్తారన్న విశ్వాసం గాఢమవుతోంది. గ్రామానికి ఆధ్యాత్మిక శోభఎగువ అబ్బవరం శ్రీ కనకదుర్గమ్మ ఆలయం స్థాపన తర్వాత గ్రామం మొత్తం ఒక కొత్త ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడుతోంది. అమ్మవారి కాంతి ఈ పరిసర ప్రాంతాలను పవిత్రతతో ముంచెత్తుతోంది. ఆలయంలో నిత్యపూజలు, అర్చన, అభిషేకాలు శ్రద్ధగా నిర్వహిస్తున్నారు. పండుగ సీజన్లలో జరిగే అలంకరణలు, ప్రత్యేక పూజలు, దీపారాధనలు భక్తులను పరవశింపజేస్తున్నాయి.గ్రామస్తులు, పరిసర ప్రాంతాల ప్రజలు కలిసి సేవా కార్యక్రమాలు, అన్నదానాలు నిర్వహిస్తూ అమ్మవారి వైభవాన్ని మరింతగా విస్తరింపజేస్తున్నారు. రోజురోజుకు అమ్మవారి మహిమ మాటలకందనిది అవుతోంది. ఆలయాన్ని దర్శించేందుకు వచ్చేవారి సంఖ్య పెరుగుతూనే ఉంది. అమ్మవారిని దర్శిస్తే ఇంటి ఆర్థిక సమస్యలు తొలగిపోతున్నాయి, ఉద్యోగ అవకాశాలు మెరుగుపడుతున్నాయి, వ్యాపారాలు పురోగమిస్తున్నాయి, కుటుంబాల్లో శాంతి నెలకొంటోంది అని భక్తులు చెబుతూ తమ అనుభవాలను పంచుకుంటున్నారు.

# పోలియో నిర్మూలిద్దాం



**పుల్లంపేట న్యూస్ -9 డిసెంబర్ 21:** రైల్వే కోడూరు నియోజకవర్గం పుల్లంపేట మండలం అనంతపల్లి పంచాయతీ, ఎంపీపీ స్కూల్ నందు పల్స్ పోలియో కార్యక్రమానికి, కాంగ్రెస్ పార్టీ రైల్వే కోడూరు నియోజకవర్గ ఇన్చార్జి గోశాల దేవి, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ నల్ల కదిరి గల శాంతయ్య, పుల్లంపేట మండల అధ్యక్షుడు సిగమాల రమేష్, చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు శాంతయ్య మాట్లాడుతూ నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు ఎంతో అవసరం అని చిన్న పిల్లల ఆరోగ్యం రేపటి దేశ భవిష్యత్తుకు అవసరమని ప్రతి బిడ్డకు పోలియో చుక్కలు వేయడం మన అందరి బాధ్యత అని ఆరోగ్యమంతమైన పిల్లలు బలమైన సమాజానికి పునాది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి సిబ్బంది, వనజ, పాల హరిత పాల్గొన్నారు.

# పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ లో పాల్గొన్న రోటరీ క్లబ్ సభ్యుల బృందము

**జమ్మలమడుగు న్యూస్-9 డిసెంబర్ 21:** పట్టణంలోని కన్నెలూరు గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ కార్యక్రమంలో పాల్గొని 0 నుండి 5 సంవత్సరాల లోపు చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలను వేయించి పోలియో రహిత భారత దేశంగా కాపాడుకోవాలని, చిన్నారుల బంగారు భవిష్యత్తు కు బాటలు వేయాలి అని ముద్దనూరు మండల వ్యవసాయ అధికారి మరియు జమ్మలమడుగు రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ మారెడ్డి వెంకట క్రిషా?రెడ్డి, మరియు సెక్రటరీ ఈ.సంజీవ రాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ కె మురళి ధర రెడ్డి,జోనల్ సెక్రటరీ కుండా భాస్కర్ పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ మారెడ్డి వెంకట క్రిషా?రెడ్డి మాట్లాడుతూ రోటరీ సంస్థ ఆధ్వర్యంలో పల్స్ పోలియో కార్యక్రమం గురించి 0 - 5 సంవత్సరాల లోపు పిల్లలు ఉన్న తల్లిదండ్రులకు అవగాహన కల్పించి తప్పనిసరిగా పిల్లల బంగారు భవిష్యత్తు కు రెండు పల్స్ పోలియో చుక్కలు వేయించాలని కోరారు.ఈ దినం అనగా 21 వ తేదీన కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో యావత్తు భారత దేశం లో ఉన్న ప్రతి పల్లె,ప్రతి పట్టణం, ప్రతి నగరం లో 5 ఏళ్ల లోపు చిన్నారులకు హెల్త్ డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో ఈ బ ృహత్తర కార్యక్రమం జరుగుతుంది అని తెలిపారు. కావున తల్లి దండ్రులు 0-5 ఏళ్ల లోవు ఉన్న పిల్లలకు రెండు పల్స్ పోలియో చుక్కలు వేయించి వారి జీవితాల్లో పోలియో మహమ్మారి దరి చేరకుండా పోలియో రహిత సమాజాన్ని స ృష్టించాలని కోరారు. ఇందులో భాగంగానే ఆర్వోగ్య శాఖ సిబ్బంది ఆధ్వర్యంలో చిన్నారులకు




బంగారు భవిష్యత్తుకు రెండు పల్స్ పోలియో చుక్కలు వేసినట్లు తెలిపారు.పోలియో రహిత భారత దేశంగా కాపాడుకునేందుకు సమాజంలో ఉన్న ప్రతి ఒక్క పౌరుడు పోలియో గురించి అవగాహన కల్పించి మీకు తెలిసిన 0 - 5 ఏళ్ల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించేలా క ృషి చేయాలని కోరారు. భారత దేశము లో ఏ ఒక్క చిన్నారి కూడా పోలియో వ్యాధి కి గురి కాకుండా చూసుకునేలా ప్రతి పౌరుడు అవగాహన కల్పించాలని కోరారు. ఈ రోజు అందుబాటులో లేని చిన్నారులకు 22, 23 తేదీలల్లో ఆరోగ్య సిబ్బంది ఇంటి దగ్గరకే వచ్చి చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు. అనంతరం రోటరీ క్లబ్ సంస్థ ఆధ్వర్యంలో చుక్కలను వేయించుకున్న చిన్నారులకు బిస్కట్స్ ప్యాకెట్ల ను అందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రోటరీ పెద్దలు కె పార్థసారథి, శ్రీనివాసులు మరియు హెల్త్ డిపార్ట్మెంట్ సిబ్బంది,ఆశా వర్కర్స్, విజయ,సుబ్బ రత్నమ్మ,కమాల్ బి,ఇంతియాజ్, గంగా దేవి,కరిష్మా,శ్రావణి,అనూష లు మరియు చిన్నారుల తల్లిదండ్రులు, పాల్గొన్నారు

# విజయవంతమైన పల్స్ పోలియో

**చాపాడు న్యూస్-9 డిసెంబర్ 21:** మండలంలోని నక్కలదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో లక్ష్మీపేట, అల్లాడు పల్లె, చిన్న గురువలూరు, పెద్ద గురువలూరు, వెదురూరు,ఎన్. ఒబాయ పల్లె, అయ్యవారిపల్లె, సచివాలయంల పరిధిలో పల్స్ పోలియో కేంద్రాలలో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతమైనట్లు నక్కలదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పి.ఓబులేసు తెలియజేశారు, ఈ సందర్భంగా డాక్టర్ ఓబులేసు మాట్లాడుతూ ఐదేళ్ల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించడం ద్వారా పోలియో రహిత సమాజాన్ని నిర్మించవచ్చని డాక్టర్ ఓబులేసు పిలుపునిచ్చారు. ప్రయాణాలలో ఉన్న పిల్లలకు, నది పరివాహక ప్రాంతాలలో పొలం పని చేసే వారిని పోలియో చుక్కలు వేసినట్లు తెలిపారు. సున్నా వయస్సు నుండి ఐదు సంవత్సరాల వరకు ఉన్న యే ఒక్క బిడ్డను కూడా మిస్ చేయవద్దు అన్నారు. ఈ కార్యక్రమంలో రూట్ సూపర్వైజర్స్ యం.రాఘవయ్య, టి.ప్రసాద్, ఆర్.భవాని , మరియు పోలియో కేంద్రాల సిబ్బంది, యంఎల్ హెచ్ పి లు, ఎ ఎన్ యం లు. అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, పాల్గొన్నారు.



# పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న ప్రొద్దుటూరు కాంగ్రెస్ ఇంచార్జ్ ఇరాన్ భాష



**ప్రొద్దుటూరు, న్యూస్-9 డిసెంబర్ 21 :** పల్స్ పోలియో దినోత్సవాన్ని పురస్కరిం చుకుని ప్రొద్దుటూరులో నిర్వహించిన పోలియో చుక్కల కార్యక్రమంలో ప్రొద్దు టూరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇరాన్ భాష పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేశారు.0 నుంచి 5 సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి, పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దామని ఆయన తెలిపారు. పల్స్ పోలియో కార్యక్రమం చిన్నారుల ఆరోగ్య రక్షణకు ఎంతో కీలకమని పేర్కొన్నారు.తల్లిదండ్రులు ఎవ్వరూ నిర్లక్ష్యం చేయకుండా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని, ఈ కార్యక్రమానికి ప్రజలందరూ చురుకుగా సహకరించాలని ఇరాన్ భాష కోరారు.

# పోలియో రహిత దేశంగా భారత్ కావాలి

**ప్రొద్దుటూరు న్యూస్-9 డిసెంబర్ 21:** దేశం లో పోలియో లేకుండా చేయాలని ఉద్దేశంతో రూపోందిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేయాలని ఎంపీజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలీం పిలుపు నిచ్చారు. డిసిఎస్ఆర్ కాలనీ ఉర్దూ పాఠశాలలో ముఖ్య అతిథిగా పాల్గొని ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు రెండు పోలియో చుక్కలు వేసి వేయించి మీ పిల్లల ఆరోగ్య భద్రత మీ చేతుల్లోనే ఉంది. ఈ రెండు చుక్కలు మీ పిల్లల శాశ్వత వికలాంగత్వం నుండి కాపాడతాయి ఈరోజు నిర్లక్ష్యం వహిస్తే రేపు మీరే బాధపడవలసి వస్తుంది. రెండు చుక్కలు చిన్నవి రక్షణ మాత్రం పెద్దది ఈ రెండు చుక్కలు రేపటి చిరునవ్వులు పోలియో రహిత భారతదేశం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈరోజు అందుబాటులో లేని వారు సోమ, మంగళవారం డోర్ టు డోర్ వచ్చి ఆశ వర్కర్లు మీ పిల్లలకు పోలియో చుక్కలు వేస్తారు కావున ఎవరు కూడా నిర్లక్ష్యం వహించకుండా పోలియో చుక్కలు వేసి భారతదేశ పోలియో రహిత దేశంగా, రాష్ట్రంగా చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీజే జిల్లా అధ్యక్షుడు జాకీర్ ఉమ్రి, పట్టణ అధ్యక్షుడు హుస్సేన్ భాష, కార్యదర్శి మహమ్మద్ రఫీ, సభ్యులు ముక్తార్, గౌస్ లాజం, సాబీర్, పాల్గొన్నారు.



# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**- సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య**

**పులివెందుల న్యూస్-9 డిసెంబర్ 21 :** పులివెందుల అర్బన్ పరిధిలోని చిన్నరంగాపురం లో నీరు నిలిచిన చోట దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను నివారించేందుకు దోమ లార్వా దశలోనే నిర్మూలన కొరకు నిల్వ నీటిలో ఆయిల్ బాల్స్ వదలడమైనది. ఈ కార్యక్రమములో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ దోమల లార్వా నిర్మూలనలో ఆయిల్ బాల్స్ ఎంతో ప్రభావవంతంగా పనిచేస్తాయి. నీటి మీద ఆయిల్ పొర ఏర్పడుతుంది లార్వా శ్వాస తీసుకోలేక మరణిస్తాయి.సాధారణ ఆయిల్ కంటే ఆయిల్ బాల్స్ ప్రభావం ఎక్కువ కాలం ఉంటుంది తరచూ వేయాల్సిన అవసరం ఉండదు. దోమలు వ ృద్ధి చెందకుండా ఉండాలి అంటే నీరు నిల్వ ఉండకుండా చేయడం, వారానికి ఒకసారి ఫ్రైడే%--%డ్రైడే పాటించడం. పాత టైర్లు, డబ్బాలు, కొబ్బరి చిప్పలు తొలగించడం, నీటి ట్యాంకులు, డ్రమ్ములను మూతలతో ఉంచడం, మురుగు నీటి సరైన ప్రవాహం, నిర్మాణ ప్రదేశాల్లో నీరు నిల్వ లేకుండా చూడాలని అని సిద్దయ్య అన్నారు. ఈ కార్యక్రమములో ఆరోగ్య కార్యకర్తలు శేషగిరి నాయక్, ప్రశాంతి, మహిళా పోలీస్ కవిత పాల్గొన్నారు.



# పొలాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండానే వ్యవసాయం

**న్యూస్ -9** ఇటీవల కాలంలో వ్యవసాయ రంగం పలు సవాళ్లను ఎదుర్కొంటుంది. ముఖ్యంగా కూలీల సమస్య, చీడపీడలు, తక్కువ దిగుబడులు, ఉత్పత్తుల అమ్మకం లాంటివి. దీనివల్ల రైతులు తీవ్రంగా నష్టపోయి, అప్పుల్లో కూరుకుపోతున్నారు. ఇలాంటి వాటన్నింటిని ద ృష్టిలో ఉంచుకుని సరికొత్త సాంకేతికతను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ప్రొఫెసర్ జయశంకర్? వ్యవసాయ వర్సిటీ పని చేస్తోంది. ఈ నేపథ్యంలోనే ఎస్?బీఐ సాయంతో తొలిసారిగా ఈ వర్సిటీలో అధునాతన ఏఐ, బోటిక్స్, ఐవోటీ ఆధారిత (అరిసా ల్యాబ్) ప్రయోగశాలను ఏర్పాటు చేసింది.

ఈ ల్యాబ్? ద్వారా నేల స్వభావం, పంటలకు చీడపీడలు, పరిష్కార మార్గాలు, ఉత్పత్తుల మార్కెటింగ్ తదితర పనులన్నీ సెన్సర్లు అమర్చిన యంత్రాలే చక్కబెట్టనున్నాయి. ఏఐ, రోబోటిక్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐవోటీ) సాంకేతిక పరిజ్ఞానంతో సేద్యానికి సంబంధించిన సమస్త పనులన్నీ శారీరక శ్రమ లేకుండా వాటికవే జరిగిపోతే అన్నదాతకు ఎంత హాయిగా ఉంటుంది. అలాంటివన్నీ సాకారం చేసే దిశగా అడుగుపడింది.రూ.15 కోట్లు ఆర్థికసాయం చేసిన ఎస్?బీఐ : అగ్రికల్చర్? వర్సిటీ అందుకు ప్రణాళికలను రూపొందించి ఇవ్వగా, వర్సిటీ పూర్వ విద్యార్థి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్?బీఐ) ఛైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) కింద రూ.15 కోట్ల ఆర్థిక సాయాన్ని అందజేశారు. తొమ్మిది నెలల వ్యవధిలోనే ఈ వినూత్న ప్రాజెక్టుకు రూపకల్పన జరిగింది. వాతావరణ మార్పులు, భూసారం దెబ్బతినడం, అధిక ఎరువులు, పంటలకు తెగుళ్లు, దిగుబడుల లోపం, అన్నదాతలకు అధిక వ్యయాలు, కూలీల కొరత లాంటి పలు సవాళ్లకు తక్కువ ఖర్చుతో కూడిన శాస్త్రీయ పరిష్కారాలను చూపించడం ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యం. రైతుల సగటు వయసు క్రమంగా పెరుగుతుండటం, యువత వ్యవసాయంపై ఆసక్తి కోల్పోతున్న పరిస్థితుల నేపథ్యంలో ఆధునిక శిక్షణలు, టెక్నాలజీలను అందుబాటులోకి తేవడం ద్వారా యువతను సేద్యం వైపు ఆకర్షించి, ఆ రంగాన్ని సుస్థిరంగా భవిష్యత్ తరాలకు అందించడం దీని ముఖ్య ఉద్దేశం.రీసెర్చ్? అండ్ ట్రైనింగ్ : విద్యార్థులు, పరిశోధకులు, ఆవిష్కర్తలకు రైతులు, నైపుణ్యాభివ ృద్ధిపై శిక్షణను అందిస్తారు. ఏఐ, ఐవోటీ (ఇంటర్నెట్? ఆఫ్ థింగ్స్?), రోబోటిక్స్ లాంటి పలు ఆధునిక సాంకేతికతలను ఉపయోగించి కచ్చితమైన, సమర్థ వ్యవసాయ పద్ధతులకు ప్రోత్సాహం అందిస్తారు.రైతులు, వ్యవసాయ ఆవిష్కర్తలు, స్టార్టప్‌లకు ప్రయోగాత్మక శిక్షణను అందించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, క్షేత్రస్థాయి పరిశోధన ప్రాంతాలను ఏర్పాటుచేస్తారు.కేంద్రీక ృత డేటా నిర్వహణ(సెంట్రలైజ్డ్? డేటా మేనేజ్?మెంట్) వేదికను ఉపయోగించి వ్యవసాయ సాంకేతికతల(అగ్రిటెక్?) అభివ ృద్ధి, అమలు, ఉత్తమ పద్ధతులను వ్యవసాయం, దాని సాంకేతికతల్లో ఉన్న నైపుణ్య లోటును తగ్గించడంతోపాటు అవసరమైన విజ్ఞానాన్ని అన్నదాతలు, వ్యవసాయ భాగస్వాములు, ఇతర సంబంధిత వర్గాలకు చేరవేయనున్నారు. ఏమేమి ఉన్నాయంటే? :ఏఐ వేదిక : పంటల పర్యవేక్షణ, నిర?యాత్మక సహాయక వ్యవస్థ, తెగుళ్ల గుర్తింపునకు ఏఐ ఆధారిత పరిశోధన వ్యవస్థలున్నాయి.స్వయంచాలక వాతావరణ కేంద్రం : ఉష్?గ్రత, వర్షపాతం, గాలి వేగం, దిశ, వాతావరణ పీడనం తదితర సమాచారాన్ని సేకరించే స్వయంచాలక(ఆటోమేటిక్) వాతావరణ కేంద్రం ఉంది. ఎరువుల వినియోగం, పంట నిర్వహణకు సంబంధించి రైతులు సరైన నిర?యాలను తీసుకునేవిధంగా మార్గదర్శనం చేస్తుంది. సమగ్ర చీడపీడల పర్యవేక్షణ వ్యవస్థతో తెగుళ్ల దాడి ప్రమాదాన్ని ముందుగానే గుర్తించి అన్నదాతలకు హెచ్చరికలు, సూచనలు అందించేందుకు వ్యవస్థ కూడా ఉంది.నేలకు సెన్సర్ల అనుసంధానం : భూమిలో తేమ, పోషకాలు, రసాయన ప్రమాణాలను తక్షణమే కొలిచేటువంటి ఆధునిక సెన్సర్లు. ఆటోమేటిక్ డ్రిప్ సాగు విధాన వ్యవస్థతో అనుసంధానమై పనిచేస్తాయి. తేమస్థాయి తగ్గిన వెంటనే డ్రిప్ దానికదే పంటకు తడులను అందిస్తుంది. తద్వారా నీటి వినియోగం 40% వరకు తగ్గుతుంది. దీనివల్ల నీటి వ ృథాను అరికట్టవచ్చుసూక్ష్మ వాతావరణ పరిశీలన వ్యవస్థ : నెట్‌హౌస్‌లో ఉష్?గ్రత, తేమ లాంట వాటిని సెన్సర్ల నుంచి లభించే డేటా ఆధారంగా ఆటోమేటిక్‌గా డ్రిప్, ఫాగింగ్ వ్యవస్థలు నియంత్రిస్తాయి. ఉష్?గ్రత అధికంగా ఉన్నప్పుడు ఫాగర్ యంత్రాలు వాటికవే పనిచేస్తూ తేమను సమతుల్యం(బ్యాలన్స్) చేస్తాయి. పంట పెరుగుదలకు అనుకూలమైనటువంటి వాతావరణాన్ని స ృష్టిస్తాయి.రోబోటిక్స్ విభాగం: వ్యవసాయానికి అనువైన డ్రోన్లు, రోబోలు తదితర యంత్రాలను రూపకల్పన చేస్తుంది. వీటిల్లో క ృత్రిమ మేధ ఆధారిత కెమెరాలు, సెన్సర్లు పంటలపై తెగుళ్ల దాడి, నీటి కొరత, పోషకాల లోపం లాంటి వాటిని ముందుగానే గుర్తించి హెచ్చరికలు అందజేస్తాయి.ప్రత్యక్ష ప్రదర్శన స్థలం : ఆధునిక వ్యవసాయ సాంకేతికతలను ప్రత్యక్షంగా వీక్షించి స్పష్టంగా అర్థం చేసుకునేవిధంగా నెట్‌హౌస్, అగ్రి-ఫొటోవోల్టాయిక్ యూనిట్లను ఏర్పాటుచేశారు. ముఖ్యంగా కూరగాయల పంటల్లో సెన్సర్లు, ఆటోమేటిక్ డ్రిప్ సాగు వ్యవస్థలను అనుసంధానిస్తారు. వీటిపై రైతులకు శిక్షణ ఇస్తారు.నెట్ హౌస్ డెమో యూనిట్ : ఇక్కడ ఏర్పాటుచేసిన నెట్‌హౌస్‌లో వాతావరణ పర్యవేక్షణకు ఉష్?గ్రత, తేమను కొలిచే సెన్సర్లను అమర్చారు. ఇవి డ్రిప్, ఫాగర్ వ్యవస్థలతో అనుసంధానమై వాతావరణ మార్పుల ఆధారంగా నీటిపారుదల, ఉష్?గ్రతను నియంత్రిస్తూ పంటలకు అనుకూల వాతావరణాన్ని స ృష్టిస్తాయి."రైతులు పొలాలకు వెళ్లాల్సిన పని లేకుండా పలు రకాల పంటలు సాగుచేసే (స్మార్ట్ వ్యవసాయం) దిశగా రాష్ట్రాన్ని నిర్మించడమే లక్ష్యంగా ఈ ప్రయోగశాలను ప్రారంభించాం. వచ్చే ఐదు సంవత్సరాల్లో సంబంధిత వ్యవసాయ యంత్ర పరికరాలను తయారు చేసి, చౌక ధరలతో రైతులకు సరఫరా చేస్తాం. రాష్ట్రంలోని రైతులకు అత్యున్నత సాంకేతికత అందించడం ద్వారా రైతన్నలకు సేవలందిస్తాం" – జానయ్య, జయశంకర్ వ్యవసాయ వర్సిటీ వీసీఎక్కడ ఉంది : వ్యవసాయ వర్సిటీలోని డిజిటల్ వ్యవసాయ కేంద్రంలో 4 ఎకరాల్లో ఈ ప్రాజెక్టును చేపట్టారు. 3,000 చ.అ భవనం నిర్మించి ప్రయోగశాల, శిక్షణ కేంద్రాలు, మానిటరింగ్ వ్యవస్థ తదితరాల నిర్వహణకు వినియోగించారు. దాదాపు 3 ఎకరాల స్థలాన్ని పంట క్షేత్రాలు, ప్రయోగాల నిర్వహణకు వినియోగిస్తున్నారు.

# వడ్డేరుల ఆశాజ్యోతి వడ్డే ఓబన్న విగ్రహ ఆవిష్కరణ

**- వైఎస్సార్ సర్కిల్‌కు అధికారికంగా వడ్డెర ఓబన్న సర్కిల్ గా నామకరణం**

**బీసీ వర్గాలకు అండగా నిలుస్తామన్న మాధవి శ్రీనివాసరెడ్డి**

**కడప బ్యూరో న్యూస్ -9 డిసెంబర్ 21:** నగరంలోని 3వ డివిజన్ లో ఘనంగా జరిగిన కార్యక్రమంలో స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న విగ్రహాన్ని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి మరియు ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే శ్రీమతి రెడ్డెప్పగారి మాధవి ముఖ్య అతిథులుగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సర్కిల్‌ను అధికారికంగా వడ్డెర ఓబన్న సర్కిల్ గా నామకరణం చేశారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో శ్రీనివాసరెడ్డి, మాధవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి, మాధవి మాట్లాడుతూ సమాజ అభివ ృద్ధికి వడ్డెర ఓబన్న త్యాగాలు సూర్తి దాయకమని పేర్కొన్నారు. బీసీ వర్గాల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేస్తూ, అన్ని వేళల బీసీలకు తోడుగా నిలుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నగర అధ్యక్షులు మన్సూర్ అలీ ఖాన్, కార్పొరేటర్లు సుదర్శన్ రెడ్డి (3వ డివిజన్), సుబ్బారెడ్డి (2వ డివిజన్), బాలక ృష?రెడ్డి (8వ డివిజన్), టీడీపీ మహిళా అధ్యక్షురాలు పార్వతి, సివిల్ సప్లై డైరెక్టర్ సుబ్బరాయుడు యాదవ్, లేబర్ వెల్ఫేర్ అసోసియేషన్ డైరెక్టర్ లోమడ మోహన్ రెడ్డి, గిడ్డంగుల శాఖ డైరెక్టర్ మురికినాటి శ్రీధర్, బీసీ సంక్షేమ



జిల్లా అధ్యక్షుడు దేరంగుల శ్రీనివాసులు, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ గండికోట వెంకటసుబ్బయ్య, జానకిరామ్, శీను, రమణయ్య, మల్లి, లింగమూర్తి సుబ్రమణ్యం, వీరయ్య, వెంకటసుబ్బయ్య, వెంకటేష్, పవన్ కుమార్, సురేష్ బాబు, వెంకటరమణ, భైరవుడు వెంకటేశు, బాలక ృష?, రాజకుల్లాయప్ప, నాగ సుబ్బన్న, లక్ష్మీకాంతయ్య, క ృష?య్య, మునుస్వామి, సుబ్బరాయుడు, భరణి, వేణుగోపాల్, వల్లెపు శేసి,వల్లెపు లక్ష్మి, విష?వర్ధన్ తదితర నాయకులు, పాల్గొన్నారు.

# క్రీడాకారులకు అండగా శ్రీనివాసరెడ్డి

**- క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు నగదు బహుమతి.**

**కడప బ్యూరో న్యూస్ -9 డిసెంబర్ 21:** క్రిస్మస్ 2025 పర్వదినాన్ని పురస్కరించుకుని ఎస్ ఆర్ మిట్ట యూత్ మాసాపేట ఆధ్వర్యంలో కడప పోలీస్ గ్రౌండ్స్ వేదికగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ఉత్సాహంగా సాగింది. ఈ టోర్నమెంట్ లో విజేతలుగా నిలిచిన జట్టుకు టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి బహుమతి ప్రదానం చేశారు. క్రీడాకారులను, యువతను ప్రోత్సహించాలనే సదుద్దేశంతో శ్రీనివాసరెడ్డి విజేతలకు తన సొంత నిధుల నుండి నగదు బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూమన కడప అమ్మాయి ఉమెన్స్ వరల్డ్ కప్ లో పాల్గొని మన జిల్లా ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పడం మనందరికీ గర్వకారణమని కొనియాడారు. ఆమె సూర్తితో ఎంతోమంది యువ క్రీడాకారులు వెలుగులోకి రావాలన్నారు.క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, శారీరక ద ృఢత్వాన్ని ఇస్తాయని, యువత క్రీడల్లో రాణించాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఇంత మంచి టోర్నమెంట్ నిర్వహించిన ఎస్ ఆర్ మిట్ట యూత్ సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నగర్ అధ్యక్షుడు మన్సూర్ అలీ ఖాన్ మరియు శేషిభూషన్ రెడ్డి క్రికెట్ టీం పాల్గొన్నారు.



# పరిగి బహార్ పేట్ డీసీఎం బీభత్సం

- అదుపు తప్పి బైకు ఆటోలపై పడ్డ డీసీఎం
- తప్పిన పెను ప్రమాదం





**డిసెంబర్ 22 వికారాబాద్ :** పట్టపగలు ఓ డీసీఎం బీభత్సం సృష్టించింది. కరెంటు స్తంభాన్ని ఢీకొని ఫుట్ పాత్ పై పార్కు చేసిన ద్విచక్ర వాహనాలతో పాటు ఆటోపై పడిన ఘటన వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం స్క్రాప్ వస్తువులు కలిగివున్న డీసిఎం ఓవర్ లోడ్ తో ఆదివారం ఉదయం పది గంటల సమయంలో పరిగి బస్టాండ్ వైపు వెళ్తుండగా డ్రైవర్ అజాగ్రత్త వల్ల అదుపుతప్పి రోడ్డు పక్కలో ఉన్న కరెంటు స్తంభాన్ని ఢీకొని పక్కనే ఫుట్ పాత్ పై పార్కు చేసి ఉంచిన నాలుగు ద్విచక్ర వాహనాలు ఓ ఆటోపై బోల్తా పడడంతో ఆటో తో పాటు ద్విచక్ర వాహనాలు పూర్తిగా ధ్వంసం అయ్యాయి ఆ పక్కన ఉన్న షాపుల ముందు చెల్లాచెదురుగా పడ్డ స్క్రాప్ సామాన్లు, ఈ ప్రమాదం జరిగిన సమయంలో ఓ చిన్నారి అక్కడే ఉన్నట్టు సిసి ఫుటేజ్ లో రికార్డు అయింది. అప్రమత్తమైన స్థాని కులు చిన్నారిపై పడ్డ వస్తువులను తొలగించి చిన్నారి ప్రాణాలను కాపాడినట్టు స్థానికులు తెలిపారు. ఈ ప్రమాదానికి కారకుడైన డీసీఎం డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నట్టు సమాచారం అనంతరం విషయం తెలుసుకున్న పోలీసులు ప్రమాద స్థలానికి చేరుకొని ఘటనకు సంబంధించి స్థానికులను అడిగి తెలుసుకుని కేసు నమోదు చేసుకున్నట్టు పోలీసులు తెలిపారు. ప్రధాన చౌరస్తాలో ఈ ఘటన చోటు చేసుకోవడంతో సుమారు రెండు గంటల పాటు ట్రాఫిక్ సమస్య ఏర్పడినట్టు వాహనాదారులు తెలిపారు.

# సర్పంచ్ వార్డు మెంబర్లను సన్మానించిన ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి

- గ్రామ అభివృద్ధి ద్యేయంగా పనిచేయాలి కరణం ప్రహ్లాద్ రావు



**డిసెంబర్ 22 వికారాబాద్ :** ఇటీవల నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిజెపి బలపరిచిన అభ్యర్థులు సర్పంచులు వార్డు మెంబర్లుగా గెలుపొందిన సందర్భంగా ఆదివారం జిల్లా కన్వీనర్ కరణం ప్రహ్లాద్ రావు, ఆధ్వర్యంలో వికారాబాద్ పట్టణంలో ఏర్పాటుచేసిన సన్మాన సభ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా హాజరై జిల్లావ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ తరపున పోటీ చేసి గెలుపొందిన సర్పంచులు వార్డు మెంబర్లను సన్మానించి వారికి శుభాకాంక్షలు తెలియజేసిన చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి, పరిగి అసెంబ్లీ ఇన్చార్జి మారుతి కిరణ్ బూనేటి, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... భారతీయ జనతా పార్టీ ప్రధానమంత్రి నరేందర్ మోడీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై ప్రజలు మీపై నమ్మకం ఉంచి మిమ్మల్ని సర్పంచులుగా ఎన్నుకున్నారు వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిరంతరం గ్రామ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ప్రజా సమస్యలే మీ సమస్యలు అనుకొని ప్రతి సమస్యను పరిష్కరించి మీ గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని వారు సర్పంచులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా ఆయా మండలాల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పరివర్తన యోగంతో ఈ రాశులకు పట్టిందల్లా బంగారమే అవుతోంది



ఈ నెల 29వ తేదీ నుంచి జనవరి 17వ తేదీ వరకు మంచి శుభయోగం ఉంది. నవగ్రహాల్లో కీలక గ్రహాలైన బృహస్పతి, బుధుడు ఈ రాజయోగాలను కల్పిస్తున్నారు. మిథున రాశిలో బృహస్పతి, ధనుస్సు రాశిలో బుధడు సంచరించడమే దీనికి కారణం. మిథున రాశికి అధిపతి బుధుడు. ధనుస్సు రాశికి అధిపతి బృహస్పతి. గ్రహాల మధ్య ఏర్పడుతున్న పరివర్తనతో పరివర్తన యోగం ఏర్పడుతోంది. దీనివల్ల ఆరు రాశులవారు తమ జీవితంలో అందలం ఎక్కుతారని జ్యోతిష్య పండితులు తెలియజేస్తున్నారు.తులా రాశివ్యాపారాల్లో అంచనాలకు మించి ఆదాయం పెరుగుతుంది. నిరుద్యోగులకు విదేశాల నుంచి కూడా అవకాశాలు వస్తాయి. ఉద్యోగంలో పదోన్నతి ఉంది. వంద శాతం ఆదాయాన్ని పెంచుకునేందుకు చేసే ప్రయత్నాలు మంచి ఫలితాలనిస్తాయి.ధనుస్సు రాశిఆదాయం పెరుగుతుంది. రెండుసార్లు ధనయోగం ఉంది. ప్రయాణాలవల్ల లాభాలను పొందుతారు. ఆర్థిక సమస్యలు, ఆస్తికి సంబంధించిన సమస్యలన్నీ చాలా సలువుగా పరిష్కారమవుతాయి. వాహన యోగం ఉంది. అలాగే సొంత ఇంటి కల కూడా నెరవేరుతుంది.కుంభ రాశిరాజకీయంగా అధికారం వస్తుంది. విదేశాల నుంచి ఉద్యోగం లేనివారు కూడా అవకాశాలను అందుకుంటారు. సమాజంలోని ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి. షేర్ మార్కెట్ వంటివాటిల్లో బాగా కలిసివస్తుంది. అనేక మార్గాల్లో ఆదాయం పెరుగుతుంది.

మేష రాశితక్కువ శ్రమతో ఎక్కువ లాభం పొందుతారు. న్యాయపరమైన కేసులన్నీ సానుకూలంగా పరిష్కారమవుతాయి. విదేశీ యానం ఉంది. అలాగే ధనయోగం, అధికార యోగం ఉంది. అధికార యోగం అనేది జీవితంలో ఒకసారికే పరిమితమవుతుంది. సీనియర్లకు కాకుండా జూనియర్లకు పదోన్నతులు దక్కుతాయి. ఉద్యోగ రీత్యా విదేశాలకు వెళ్లే అవకాశం లభిస్తుంది.మిథున రాశిరాజకీయంగా పలుకుబడి పెరుగుతుంది. బాగా డబ్బుకన్న కుటుంబంతో వివాహం కుదురుతుంది. లేదంటే ప్రేమలో అయినా పడతారు. స్టాక్ మార్కెట్ కుసంబంధించినవి అంచనాలకు మించి లాభాలను అందిస్తాయి వ్యాపారాన్ని విస్తరిస్తారు. విదేశాలకు వృత్తి రీత్యా, ఉద్యోగ రీత్యా వెళతారు.సింహ రాశిబాగా డబ్బుకన్న కుటుంబానికి చెందిన వ్యక్తితో వివాహమవుతుంది. ఉద్యగంలో మీ సమర్థతను గుర్తించి ప్రమోషన్ ఇస్తారు. మీరు పట్టిందల్లా బంగారమే అవుతుంది. వ్యాపారాలను కొత్త పుంతలు తొక్కిస్తారు. రాజకీయ ప్రముఖులతో సంబంధాలు ఏర్పడతాయి.

# 2026 జనవరి నుండి ఈ రాశులవారికి శుభవార్తల వెల్లువ..

వేద జ్యోతిష్య శాస్త్రంలో 2026లో అనేక గ్రహాలు తమ రాశి చక్రాన్ని మార్చుకుంటూ ఉంటాయి. దేవతల గురువైన బృహస్పతి 2026 లో పుష్య నక్షత్రం లోకి ప్రవేశిస్తాడు. శని అధిపతి అయిన పుష్య నక్షత్రంలో 12 సంవత్సరాలు తర్వాత జనవరి 30వ తేదీన బృహస్పతి సంచారం కొన్ని రాశుల వారికి అదృష్టాన్ని ఇస్తుంది.పుష్య నక్షత్రంలో గురు సంచారంఆ రాశుల వారు ఊహించిన ఆర్థిక ప్రయోజనాలను పొందుతారు. బృహస్పతి పుష్య నక్షత్రంలో సంచారం చేయడం వల్ల కొన్ని రాశులవారు శుభవార్తలు వింటారు. పుష్య నక్షత్రంలో గురు సంచారంతో లబ్ధిని పొందే ఆ రాశుల గురించి తెలుసుకుందాం.కర్కాటకరాశి వారికి బృహస్పతి పుష్య నక్షత్ర సంచారం కలిసి వస్తుంది. ఈ సమయంలో కర్కాటకరాశి జాతకులు కొత్త ఉద్యోగాలను పొందుతారు. వర్తక వ్యాపారాలు చేసే వారికి లాభాలు వస్తాయి. గౌరవ ప్రతిష్టలు పెరుగుతాయి. కుటుంబంతో సంతోషంగా ఉండే అవకాశం వస్తుంది. చాలా కాలంగా పెండింగ్లో ఉన్న పనులు పూర్తవుతాయి. కర్కాటక రాశి వారి మానసిక సమతుల్యత పెరుగుతుంది. వివాహితులు అదుతేమైన వైవాహిక జీవితాన్ని అనుభవిస్తారు. అవివాహితులకు వివాహ ప్రతిపాదనలు వస్తాయి.

కన్యారాశికన్యా రాశి వారికి బృహస్పతి పుష్య నక్షత్ర సంచారం సానుకూల ఫలితాలను ఇస్తుంది. ఈ సమయంలో కన్యారాశి జాతకులు ఏ పని చేసినా కలిసి వస్తుంది. కొత్త ఆదాయ వనరుల ద్వారా డబ్బు సంపాదిస్తారు. పెట్టుబడులు ప్రయోజనాలను చేకూరుస్తాయి. పిల్లలకు సంబంధించి శుభవార్తలు వింటారు. పోటీ పరీక్షల్లో విద్యార్థులు విజయం సాధిస్తారు. ఆర్థిక స్థిరత్వం పెరుగుతుంది. ఇంట్లో శాంతి, సంతోషం ఉంటుంది. వ్యాపారవేత్తలు పెద్ద వ్యాపార ఒప్పందాలను చేసుకుంటారు.ధనుస్సు రాశిబృహస్పతి పుష్య నక్షత్రంలో సంచారం చేయడం ధనుస్సు రాశి జాతకులకు అదృష్టాన్ని ఇస్తుంది. ఈ సమయంలో ధనస్సు రాశి వారు వ్యాపారంలో గణనీయమైన విజయాలను సాధిస్తారు కుటుంబ సంబంధాలు బలపడతాయి. మానసిక ప్రశాంతత కలుగుతుంది. సానుకూల శక్తిని అనుభవిస్తారు. సామాజిక ప్రతిష్ట పెరుగుతుంది. ఆస్తులు, వాహనాలు కొనుగోలు చేస్తారు. డబ్బు ఆదా చేయడంలో విజయం సాధిస్తారు. ఈ సమయంలో వ్యక్తిత్వం మెరుగుపడుతుంది.



# గౌహతి ఎయిర్ పోర్టులో కొత్త టెర్మినల్ ను ప్రారంభించిన ప్రధాని మోదీ..



అసోం రాజధాని గౌహతిలోని లోక్ ప్రియా గోపీనాథ్ బర్డోలాయ్ అంతర్జాతీయ విమానాశ్రయం 'ది బాంబూ ఆర్కిడ్స్' టెర్మినల్ ను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. కాన్సెప్ట్ నుంచి ఏడాదిలోపే ఈ ప్రాజెక్ట్ పూర్తికావడం దేశ మౌలిక సదుపాయల అభివృద్ధి వేగానికి నిదర్శనం అని అన్నారు. ఇక ఆదానీ ఎయిర్పోర్ట్ హెూల్డింగ్స్ లిమిటెడ్ దీనిని నిర్మించింది.ఈ నూతన సదుపాయం డిజియాత్ర ప్రాసెసింగ్ ను, వెదురుతో ప్రేరణ పొందిన ప్రత్యేక డిజైన్ను కలిగి ఉంది. 2032 నాటికి ఏటా 13.1 మిలియన్ల ప్రయాణికులను నిర్వహిం చాలని లక్ష్యం. ఇది ఈశాన్య ప్రాంత విమానయాన అనుసంధానాన్ని మరింత పటిష్ఠం చేస్తుంది.కఠినమైన ఆపరేషనల్ రెడీనెస్ అండ్ ఎయిర్పోర్ట్ ట్రాన్స్ఫర్ కార్యక్రమాన్ని అమలు చేశారు. జర్మనీలోని మునిచ్ నిపుణుల బృందం సహకారంతో, మొదటి రోజు నుంచే సురక్షితమైన, సజావుగా కార్యకలాపాలు జరిగేలా నిర్ధారించారు. టెర్మినల్ డిజైన్ ను ప్రధాని ఫిబ్రవరిలో 'అడ్వాంటేజ్ అస్సాం 2.0'లో ఆవిష్కరించారు. ప్రాంతీయతను ప్రతిబింబించే 'ది బాంబూ ఆర్కిడ్స్' టెర్మినల్, అస్సాం 'కోపూ ఫూల్' (నక్క తోక ఆర్కిడ్), 'భోలుకా' వెదురు, అరుణాచల్ ప్రదేశ్ 'అపతాని' వెదురు రకాల సూర్తితో నిర్మితమైంది. సహజ పదార్థాలు, పగటి వెలుగు, ఆధునిక డిజైన్ ఈశాన్య పర్యావరణ, సాంస్కృతిక వైవిధ్యాన్ని చూపుతుంది.దీని నిర్మాణంలో సుమారు 140 మెట్రిక్ టన్నుల స్థానిక వెదురును వినియోగించారు. ఆధునిక ఇంజనీరింగ్ ద్వారా సంప్రదాయ హస్తకళను పునర్నిర్మించడం, ప్రకృతి-ఆధారిత విమానాశ్రయ నిర్మాణంలో ఇది భారతదేశంలోనే ప్రముఖ ఉదాహరణ.ఈ ప్రాజెక్ట్ను గౌహతి అంతర్జాతీయ విమానాశ్రయం లిమిటెడ్ అభివృద్ధి చేయగా, కార్యకలాపాలను నిర్వహిస్తోంది. ఇది డిజైన్, ఇంజనీరింగ్, సంసిద్ధత, నిరీత సమయపాలనతో కూడిన అదానీ గ్రూప్ సమగ్ర మౌలిక సదుపాయాల విధానానికి నిదర్శనం.

ప్రధాని మోదీ ఈ ప్రారంభోత్సవాన్ని 'వికాస్ కా ఉత్సవ్' లో భాగంగా అభివరించారు. 'యాక్ట్ ఈస్ట్ పాలసీ' కింద అసోం.. భారత్ తూర్పు ద్వారంగా ఉదవిస్తోందని పేర్కొన్నారు. వెదురు టెర్మినల్ బలం, స్థిరత్వం, 'విక్షిత్ భారత్' సాధనలో రాష్ట్ర పాత్రకు ప్రతీక అన్నారు.అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ మాట్లాడుతూ.. "గౌహతి టెర్మినల్ ప్రపంచ స్థాయి ఎయిర్పోర్ట్ మౌలిక సదుపాయాలను స్థానికతను నిలుపుకుంటూనే వేగంగా అందించగలదని రుజువు చేస్తుంది. ఇది ఈశాన్య ప్రాంత అనుసంధానం, ఆర్థిక వృద్ధికి తోడ్పడి ప్రయాణీకులకు ఆధునిక ప్రయాణ అనుభవాన్ని అందిస్తుంది" అని అన్నారు.డిజియాత్ర ప్రాసెసింగ్, స్మార్ట్ చెక్-ఇన్ వ్యవస్థలతో ఈ టెర్మినల్ నిర్మించబడింది. 2024-25లో గౌహతి విమానాశ్రయం 6.50 మిలియన్ల మంది ప్రయాణీకులను నిర్వహించింది. ప్రస్తుతం, గౌహతి భారత్ లో 10వ అత్యంత రద్దీ విమానాశ్రయంగా, ఈశాన్య రాష్ట్రాలకు కీలక కేంద్రంగా ఉంది.ఈ విమానాశ్రయ అభివృద్ధికి రూ. 5,000 కోట్లు పెట్టుబడి పెట్టారు. ఇందులో (మెయింటెనెన్స్, రిపేర్, ఓవర్హాల్) సౌకర్యాల కోసం రూ. 1,000 కోట్లు కేటాయించారు. కార్గో మౌలిక సదుపాయాలు వాణిజ్యం, లాజిస్టిక్స్, ఉపాధిని బలోపేతం చేస్తాయి. నేతృత్వంలో జాతీయ విమానయాన విస్తరణలో గౌహతి మైలురాయి. డిసెంబర్ 25న ప్రారంభించనున్న నవీ ముంబై అంతర్జాతీయ విమానాశ్రయం దేశంలో అతిపెద్ద గ్రీన్ ఫీల్డ్ ప్రాజెక్టులలో ఒకటి. ఈ పరిణామాలు భారతదేశ మౌలిక సదుపాయాల వేగం, స్థాయి, కార్యాచరణ సంసిద్ధత, డిజైన్ శ్రేష'త ఏకమై భవిష్యత్తు వృద్ధి ద్వారాలను సృష్టించడాన్ని ప్రతిబింబిస్తాయి.

# కుప్పకూలుతున్న బంగారం ధరలు: పండగ సీజన్ లో




గత వారం బంగారం, వెండి ధరల్లో తీవ్ర హెచ్చుతగ్గులు నమోదయ్యాయి. అయిదు ట్రేడింగ్ రోజుల్లో దేశీయ మార్కెట్లో బంగారం ధరలు కాస్త తగ్గుముఖం పట్టగా, మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ మాత్రం స్వల్పంగా పెరిగాయి. మరోవైపు- వెండి ధరలు ఈ రెండు ట్రేడింగ్ మార్కెట్లలోనూ గణనీయమైన మార్పులను చవిచూశాయి. ఇండియన్ బులియన్ జ్యువెలర్స్ అసోసియేషన్ వెబ్సైట్ ప్రకారం గత అయిదు ట్రేడింగ్ రోజుల్లో బంగారం ధరలు తగ్గాయి.ఈ నెల 12వ తేదీ సాయంత్రం మార్కెట్ ముగిసే సమయానికి 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. 1,32,710 ఉండగా, 19న శుక్రవారం సాయంత్రం నాటికి ఇది రూ. 1,31,779కి తగ్గింది. వారం రోజుల్లో 10 గ్రాముల బంగారం ధర రూ. 931 తగ్గింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ గత వారం స్వల్ప పెరుగుదల నమోదైంది. 12న గోల్డ్ ఫ్యూచర్స్ ధర 10 గ్రాములకు రూ. 1,33,622 ఉండగా, శుక్రవారం నాటికి రూ. 1,34,206 వద్ద ముగిసింది. ఈ లెక్కన వారం రోజుల్లో 10 గ్రాముల బంగారం ధర రూ. 584 పెరిగింది.దేశీయ మార్కెట్లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. 1,31,779, 22 క్యారెట్లు రూ. 1,28,620, 18 క్యారెట్లు ధర రూ. 1,06,740లుగా నమోదైంది. అదే సమయంలో వెండి ధరలు మాత్రం రికార్డులు నెలకొల్పాయి. గత వారంలో వెండి ధరలు పాత రికార్డులన్నింటినీ బద్దలు కొట్టి రూ. 2,00,000ను అధిగమించాయి. శుక్రవారం స్వల్పంగా తగ్గినప్పటికీ, ఈ మొత్తం నుంచి దిగట్లేదు. డిసెంబర్ 12న కిలో వెండి ఫ్యూచర్స్ ధర రూ. 1,92,851 ఉండగా, 19న శుక్రవారం నాటికి 439 తగ్గింది. అయినప్పటికీ దీని ధర రూ 2,08,000లకు పైమాటే.

# కలబంద వీరికి విషంతో సమానం..



కలబంద (అలోవెరా) అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. చర్మాన్ని, జీరవ్యవస్థను, జుట్టును ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. ఇందులో యాం టీ-ఆక్సిడెంట్, యాంటీ-బ్యాక్టీరియల్ లక్షణాలు ఉంటాయి. ఇది చర్మంపై గాయాలను, కాలిన గాయాలను, మొటిమలను నయం చేస్తుంది. జీర?క్రియను మెరుగుపరుస్తుంది. బరువు తగ్గడానికి సహాయపడుతుంది. రక్తంలో చక్కెరను తగ్గిస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది. అయితే, కలబంద అందరికీ అమృతం కాదు. గర్భిణీ స్త్రీలకు ఇది విషంతో సమానమని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు.ఆయుర్వేద నిపుణుల ప్రకారం, కలబంద అనేక వ్యాధులకు ప్రయోజనకరంగా ఉన్నప్పటికీ, దాని వినియోగం అందరికీ సురక్షితం కాదు. కలబంద అధిక మొత్తంలో తీసుకోవడం వల్ల విరేచనాలు, కడుపు నొప్పి, నిర్జలీకరణం, పొటాషియం లోపం ఏర్పడవచ్చు. ఇది మూత్రపిండాలపై అదనపు ఒత్తిడిని కలిగిస్తుంది. మూత్రపిండాల సమస్యలను మరింత తీవ్రం చేస్తుంది. గర్భిణీ, పాలిచ్చే మహిళలు కలబందకు దూరంగా ఉండటం మంచిది. ఎందుకంటే ఇది తల్లి, బిడ్డ ఇద్దరికీ హానికరం. ఎళీళీతుస్రావం సమయంలో, చిన్న పిల్లలకు కూడా కలబందను నివారించాలి. కలబందను తీసుకునే ముందు ఆయుర్వేద వైద్యుడిని సంప్రదించడం చాలా ముఖ్యం.

